# ఋణకేతుని కథ



కాకరాజా! నీ మాటే కాక వ్యూహకూడ మంచిదికాదు. పరాయి గొడవల్లో కలుగచేసుకోరాదు. నువ్వే చిక్కుల్లో ఇరుక్కుంటావు ఋణకేతుడులా జాగర్త అంది నాగలక్ష్మి వెటకారంగా.

ఎవరా ఋణకేతుడు? అన్నాడు సుబ్బన్న భార్యవంక చూసి.

నాగలక్ష్మి ఆ కథ చెప్పింది.

పూర్వము ఋణవ్రతుడు అనే వాడొకడు ధనస్వామి అనే శ్రేష్ఠిని అప్పడగబోయాడు. ధనస్వామి లేదంటున్నాడు. ఇతను ఇవ్వమంటున్నాడు. దారిని పోయే ఇంధనస్వామి వీరి తగాయిదా చూసి పలకరించి యేమయ్యా మా ఋణస్వామి మహాయోగ్యుడు గదయ్యా. బుద్ధిమంతుడు గదయ్యా అతనికి అప్పివ్వడానికి సందేహమేల అన్నాడు నవ్వుతూ. ధనస్వామి కోపగించుకుని నేనలా కళ్లు మూసుకుని అప్పులివ్వలేను. అంత నమ్మకము ఉంటే నువ్వే ఇవ్వరాదా అన్నాడు. ఓ ఎందుకివ్వనూ అనేశాడు ఇంధనస్వామి కళ్లు మూసుకునే. అవి తెరవగానే కటుక్కున నాలిక్కరచుకొని, అదీ అప్పుడే ఆ దారిని అమ్మొచ్చిన గంపలో పచ్చి వెలక్కాయా కలిపి మింగేసి గుడ్లు మిటకరించి "చేత డబ్బయితే లేదుగాని" అని – సాగదీశాడు.

దానికేముంది నీక్కావాలంటే నేను అప్పిస్తాను. నిన్ను నమ్మగలనుగా అంటూ ధనస్వామి ఇంధనస్వామికి అప్పిచ్చాడు. గత్యంతరంలేక ఇంధనస్వామి దానిని ఋణకేతుడి చేతుల్లో తగలేశాడు. అది ఇంక మళ్లీరాదని సలహా ఇచ్చేముందే తనకు తెలుసు. కాబట్టే ఇంటికెళ్తూనే అంగరకా విప్పి భోరున ఓ ఏడుపు ఏడ్చి ఊరుకున్నాడు. కాబట్టే ఓ కాకరాజా ఖబర్దార్: చెట్టుమీంచి నీ గూటికే మోసం రాగలదు అంది నాగలక్ష్మి.

కాకరాజు భార్య కంగారుపడి కావురు బావురని ఏడ్చి నాగలక్ష్మిని బతిమాలుకుంది. నా తల్లీ, పిల్లలవాళ్ళం, అలాటి పనులు చెయ్యకండె అంది. అని మొగుడి డొక్కలో

రెక్కతో పొడిచింది. రెక్కాడితేగాని డొక్కాడనివాళ్ళం. మనకే రభసలేల? నీవుపోయి పిల్లలకి మేత పట్రాకుండా కాకమ్మ కబుర్లూ నువ్వూనూ అని మందలించింది.

తరువాత ఓ రెండు నిముషాల సేపు నిశ్శబ్దం గంభీరంగా ఉపన్యసించింది.

ఇంతకీ యేమంటారు? పుట్ట కాళీచేస్తారా లేదా అంది నాగలక్ష్మి కర్కశంగా.

చిత్తం తమరిలా అంటే ఎలా. కాళీ చెయ్యాలన్నా లక్షలకొద్దీ ఉన్నాం. కాబట్టి వ్యవధి పడుతుంది. ఈలోగా మీరు తొందరపడితే కుట్టి చంపేస్తాం గాన గ్రహించగలరు అన్నాడు సింహాద్రి.

కాపోయినా, పదికాలాలు మనకి అప్పిస్తే వీళ్ల పుట్ట మునుగుతుందా. నిజంగానే రేపు వరదలొచ్చి పుట్ట కొట్టుకుపోతే ఏంగాను ఋణతిలకుడి డబ్బులా అందో కుర్ర చీమ.

★ ★ ★